ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.26.06.2025 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా సహా ఆక్సియం-4 సిబ్బందితో స్పేస్ ఎక్స్ డ్రాగన్ - అంతరిక్ష నౌక ఈ సాయంత్రం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో అనుసంధానమైంది.
2. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి.
3. జంట నగరాల్లో ఆషాఢ బోనాల వేడుకలు ఈరోజు గోల్కొండ జగదాంబికా ఆలయంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.
4. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వచ్చే ఐదు రోజులు ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

-------------------------

**SPACE**

భారత వైమానిక దళం గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాతో సహా ఆక్సియం-4 సిబ్బందిని మోసుకెళ్లిన స్పేస్ ఎక్స్ డ్రాగన్ - అంతరిక్ష నౌక ఈ సాయంత్రం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో అనుసంధానమై - చరిత్ర సృష్టించింది. దీనితో భారతదేశం 41 సంవత్సరాల తర్వాత అంతరిక్షంలోకి ఒక వ్యోమగామిని తీసుకువెళ్లినట్లైంది. అమెరికా, భారతదేశం, పోలాండ్, హంగేరీ నుండి నలుగురు వ్యోమగాములు అంతరిక్షం కేంద్రంలో - 14 రోజుల పాటు శాస్త్రీయ పరిశోధనలు చేస్తారు. ఈ సందర్భంగా శుభాంషు శుక్లా మాట్లాడుతూ.....

**SOUNDBYTE-SHUKLA**

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో విజయవంతంగా ప్రవేశించినందుకు - భారత వైమానిక దళం గ్రూప్ కెప్టెన్ - శుభాన్షు శుక్లాతో పాటు ఆక్సియం-4 మిషన్ బృందాన్ని - కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అభినందించారు.

**NSD**

-------------------------------

**DAY – DRUG ABUSE**

దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 14 కోట్ల మందికి పైగా ప్రజలు - నషా ముక్త్ భారత్ అభియాన్‌లో చేరారని - కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ సహాయ మంత్రి - బి.ఎల్. వర్మ చెప్పారు. 4 లక్షలకు పైగా విద్యా సంస్థలు కూడా ఈ ప్రచారంలో చేరాయని తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ మంత్రి ఈ విషయం చెప్పారు.

**SOUND BYTE B L VARMA**

ఈ సందర్భంగా తెలంగాణ అంతటా అనేక కార్యక్రమాలు జరిగాయి. వీటిలో పోలీసులు, స్వచ్ఛంధ సంస్థలు, విద్యాసంస్థలు - ప్రదర్శనలు, ర్యాలీలు సమావేశాలు నిర్వహించి, సాధారణ ప్రజలకు, యువతకు, విద్యార్థులకు అవగాహన కల్పించా .

**NSD/PTC/NGK/DESK**

---------------------

**డ్రగ్ అబ్యూజ్-CM**

ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వెళ్లాల్సిన తెంలగాణ మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే అది గౌరవం కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. యువత వ్యసనాలకు బానిస కాకుడదని, విజయాలను అందుకునేందుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి అన్నారు.

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి. తెలంగాణా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సినిమా పరిశ్రమప్రముఖులతో కలసి సందర్శించారు. సినీ నటులు రామ్ చరణ్, విజయ్ దేవరకొండ, తెలంగాణా చలన చిత్ర అభివృద్ధి సంస్థ అధ్యక్షులు దిల్ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంటు సభ్యులు విశ్వేశ్వర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్త, డీజీపీ Dr జితేందర్,

TGNAB డైరెక్టర్ సందీప్ శాండిల్య, ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ సహా పలువురు ప్రముఖులు మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై పోరాటానికి మద్దతుగా నిలిచారు. ప్రస్తుతం ఈ కార్యక్రమం కొనసాగుతోంది.

**MSL**

----------------------

## HOME MINISTER

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ నెల 29న నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డును ప్రారంభించి, రైతు ర్యాలీలో ప్రసంగిస్తారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి – జి. కిషన్ రెడ్డి ఈరోజు నిజామాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రైతులందరికీ ప్రయోజనం చేకూరేలా బోర్డు కోసం సమన్వయంతో కూడిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని రైతులను కోరారు. బోర్డు ప్రధాన కార్యాలయం నిజామాబాద్‌లో ఉంటుందని, కేంద్రం - విలువ ఆధారిత ఉత్పత్తులకు చర్యలు తీసుకుంటుందని, ఉపాధి అవకాశాలను పెంచడంతో పాటు, పసుపు రైతులకు లాభదాయక ధరలను అందిస్తుందని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు.

**SOUND BYTE KISHAN REDDY**

అంతకుముందు సంవిధాన్ హత్య దివాస్‌లో భాగంగా అత్యవసర పరిస్థితుల చిత్రాల ప్రదర్శనను - కిషన్ రెడ్డి ప్రారంభించారు.

**MSL/PTC/MNCL**

------------------------

### BREAK

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

----------------------------

## AADHAR

ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ - IBPS నిర్వహించే పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల గుర్తింపుకు ప్రభుత్వం - ఆధార్ ప్రామాణీకరణను ధృవీకరించింది. IBPS ఇప్పుడు స్వచ్ఛంద ప్రాతిపదికన ఆధార్ ప్రామాణీకరణను ఉపయోగించుకోవచ్చని ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన ఆర్థిక సేవల విభాగం జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొంది.  పరీక్షలు, నియామక ప్రక్రియల సమయంలో - అభ్యర్థుల గుర్తింపును ధృవీకరించడానికి ఈ చర్య ఉపకరిస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

-------------------

**BONALU**

జంట నగరాల్లో ఆషాఢ బోనాలు వేడుకలు ఈరోజు గోల్కొండ కోట సమీపంలోని చారిత్రాత్మక జగదాంబికా ఆలయంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు, మొదటి బోనం సమర్పించారు. బీఆర్ఎస్ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, బీజేపీ పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఇతర ప్రజా ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాంప్రదాయ దుస్తుల్లో మహిళా భక్తులు అలంకరించిన బోనం కుండలను తలపై పెట్టుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. హైదరాబాద్, సికింద్రాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో నెల రోజుల పాటు ఈ బోనాలు జరుపుకుంటారు. సాంస్కృతిక కార్యక్రమాలు, భద్రతా చర్యలు, పారిశుద్ధ్య పనులతో సహా పండుగను సురక్షితంగా, సజావుగా నిర్వహించడానికి - రాష్ట్ర ప్రభుత్వం విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. 3 వేలకు పైగా దేవాలయాలలో బోనాల వేడుకల కోసం - ప్రభుత్వం 20 కోట్ల రూపాయలు మంజూరు చేసింది

**MSL**

-----------------

**BRS-JURALA**

జూరాల ప్రాజెక్ట్ 9వ నెంబర్ గేట్  వద్ద వైరు తెగిపోవడం - ప్రభుత్వ నిర్లక్ష్యానికి స్పష్టమైన రుజువు అని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.తారక రామారావు ఆరోపించారు.

ప్రభుత్వం ప్రస్తుత ప్రాజెక్టులను నిర్వహించగల స్థితిలో లేదని, జూరాల ప్రాజెక్టును ప్రమాదంలో పడేసిందని సామాజిక మాధ్యమ పోస్టులో ఆరోపించారు. దిగువ ప్రాంతాల ప్రజలను వెంటనే అప్రమత్తం చేయాలని, ఎగువ నుండి పెరుగుతున్న ఇన్‌ఫ్లోను నిరంతరం అంచనా వేయడం ద్వారా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జూరాల వరద క్రమంగా పెరగడంపై ప్రభుత్వం స్పందించలేదని కూడా ఆయన ఆరోపించారు.

**MSL**

-------------------------

**WEATHER**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో రానున్న ఐదు రోజుల పాటు ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించి, ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఈశాన్య అరేబియా సముద్రం నుండి వాయువ్య బంగాళాఖాతం, ఛత్తీస్‌గఢ్ మీదుగా అల్పపీడన ద్రోణి ఏర్పడిందని అధికారులు తెలిపారు. ధరిమిల గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని కూడా వారు పేర్కొన్నారు.

**DESK**

-----------------------------

**GHMC-SPECIAL DRIVE**

హైదరాబాద్‌ను యాచక రహితంగా మార్చడానికి GHMC ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించింది. యాచకులను గుర్తించి, వారిని షెల్టర్ హోమ్‌లకు లేదా వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం ప్రారంభించింది. నగరంలోని అనేక ప్రధాన కూడళ్లలో - వారు ఇబ్బందులకు గురిచేస్తున్నందున GHMC కమిషనర్ ఈ డ్రైవ్‌కు ఆదేశించారు.

**DESK**

--------------------------

**CLOSING**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

--------------------------